http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 19 ఆగస్టు 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

### రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు

## పారిపోతున్నాయి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రేవంత్ చేతకాని పాలనతో రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయింది
- ప్రత్యక్షంగా 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టింది
- ఢిల్లీకి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా



**హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత, సీఎం రేవంత్ రెడ్డి చేతకాని పాలనతో పరిశ్రమలు తెలంగాణ నుంచి పారిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చేతకాని పాలనతో రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయిందని విమర్శించారు. ప్రత్యక్షంగా 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టిందని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ శ్రమ.. - మిగతా3లో



## ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

- అలాస్కా భేటీపై నేతల చర్చ..!
- పుతిన్-ట్రంప్ సమావేశం భారత్‌పై ప్రభావం అసంపూర్ణంగా ఉన్నాయి.
- ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.
- పుతిన్-ట్రంప్ మధ్య చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వకపోతే.. భారత్ మరిన్ని సుంకాలకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు.

### 'తెలంగాణాలోనూ ఓట్ చోరీ'..

# వారి భరతం పడతాం

- ఓట్ చోరీ అంశంలో తప్పు చేసినవారిని వదిలేసి.. తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది
- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం
- పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం
- మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు.
- రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు.
- అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు
- ఓట్లతో మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చింది.



**హైదరాబాద్**

'బీహార్‌లోనే కాదు.. తెలంగాణలో ఓటు చోరీ చేసేందుకు కుట్ర జరుగుతోంది. ఆ కుట్ర చేసేవారి భరతం పడదాం' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓట్ చోరీ అంశంలో తప్పు చేసినవారిని వదిలేసి..తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది. ఇది ఎంతవరకు న్యాయమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం రవీంద్ర భారతి వేదికగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్.. రాహుల్ గాంధీ ఆరోపణలకు ఏడు రోజుల్లో సమగ్ర అఫిడవిట్ సమర్పించాలన్న ఈసీ ఆదేశాలపైవిధంగా స్పందించారు. 'ఆనాడే బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటను మైనింగ్ పేరుతో చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసింది. ఆనాడు కోటపైకి - మిగతా3లో

## 2040కల్లా జాబిల్లిపై త్రివర్ణ పతాకం

- 'వ్యోమిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్టబోతున్నాం
- ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర
- 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుంది
- 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారు
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్



## చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తొలగించండి

- ప్రధానికి మంత్రి తుమ్మల లేఖ
- రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం
- కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోంది
- వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైంది
- జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది.

**హైదరాబాద్**

చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, - మిగతా3లో





## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి

- డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలి
- వైకల్యం వంటివి సంభవిస్తే.. దానిని ఎదుర్కోవడానికి బీమా రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలించాలి : కేంద్రానికి సుప్రీం సూచన

## విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ?

- విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది
- రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలు



## రాజకీయ పార్టీల్లో అనిశ్చితి?



- నాటకంలో ఒక ఎపిసోడ్ ముగిసిందనుకునే లోపు మరో ఎపిసోడ్ కు తెర లేవడం జరుగుతూనే ఉంది.
- పరిస్థితులు ఎప్పుడూ ఏ విధంగా మార్పులు చెందుతాయో అర్థం కానీ పరిస్థితి.
- గడిచిన ఏడాది కాలంలో పరిస్థితి వేరు.. ఈ నెల రోజుల్లో మారిన సమీకరణాలు వేరు
- ఒక్కో ఇష్యూ తెరమీదకు వచ్చి అట్టే మాయమైపోతున్న తీరు ఆశ్చర్యం కలుగుతుంది

**హైదరాబాద్**

రాజకీయాలు అందరికీ ఒక పట్టానా అర్థం కానీ బ్రహ్మ పదార్థం. ఈ రంగంలో రోజు, రోజుకు మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నాటకంలో ఒక ఎపిసోడ్ ముగిసిందనుకునే లోపు మరో ఎపిసోడ్ కు తెర లేవడం జరుగుతూనే ఉంది. అలాగే అన్ని పార్టీల్లో ఒకేవిధమైన సమస్య పొడసూపడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వీటిలో కొన్నిటికి నాయకులు కారణమైతే, మరికొన్ని పరిస్థితులు కారణమవుతాయి. పరిస్థితులు ఎప్పుడూ ఏ విధంగా మార్పులు చెందుతాయో అర్థం కానీ పరిస్థితి. గడిచిన ఏడాది కాలంలో పరిస్థితి వేరు. ఈ నెల - మిగతా3లో

## అభివృద్ధిని ప్రచారం చేసే బాధ్యత సోషల్ మీడియా వారియర్లదే



- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- నిబద్ధతగా పనిచేసే సోషల్ మీడియా వారియర్లకు సంపూర్ణ గౌరవం, గుర్తింపుతోపాటు తగిన సాయం కూడా
- తటస్థ ఓటర్లు సహాయక సంఘాలు, వాట్సాప్ గ్రూపులు, చానళ్లు సృష్టించి వారికి మన పోస్టులు చేరేవిధంగా చూడాలి
- అదేవిధంగా తప్పుడు ప్రచారాలను ఖండించాలి
- వాస్తవ పోస్టులను పొందుపరచాలి

**కోదాడ**

కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో వందల కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్లదేనని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో రెండు నియోజకవర్గాల సోషల్ మీడియా వారియర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు నియోజకవర్గాలలో దవాఖానలు, రోడ్లు, సాగు నీరు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఎత్తిపోతల పథకాలు తదితర అభివృద్ధి పనులపై ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా, వాట్సాప్‌లలో పోస్టులు పొందుపర్చి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించే విధంగా - మిగతా3లో

# ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ట్రంప్‌తో అలాస్కాలో జరిగిన సమావేశం గురించి ప్రధాని మోదీకి వివరించారు. ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా పుతిన్‌తో జరిగిన సంభాషణ గురించి వెల్లడించారు. ట్రంప్‌తో జరిగిన సమావేశం గురించి సమాచారాన్ని తెలియజేసినందుకు పుతిన్‌కు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంలో భారత్ అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందని.. రాబోయే రోజుల్లో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆగస్టు 15న అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన విషయం తెలిసిందే.

ఈ భేటీలో కాల్పుల విరమణపై చర్చించారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ అమలుపై ఏకాభిప్రాయానికి రాలేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారతదేశంపై



50 శాతం సుంకం విధించిన సమయంలో సమావేశం జరిగింది. సుంకాలపై భారత్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. అగ్రరాజ్యం చర్యలు అన్యాయం, అసంబద్ధమని పేర్కొంది. అయితే, జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. రష్యా అధ్యక్షుడు, ప్రధాని మోదీ మధ్య జరిగిన సంభాషణలను పరిశీలిస్తే.. అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రష్యా భారత్‌తోనే ఉందని స్పష్టంగా తెలుస్తున్నది.

పుతిన్-ట్రంప్ సమావేశం భారత్‌పై ప్రభావం అసంపూర్ణంగా ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు కోసం భారత్‌పై తాను విధించిన 25 శాతం అదనపు సుంకం ప్రభావం కనిపించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక సందర్భాల్లో చెప్పారు. పుతిన్-ట్రంప్ మధ్య చర్చలు ఎలాంటి ఫలితాలను ఇవ్వకపోతే.. భారత్ మరిన్ని సుంకాలకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో అలాస్కా సమావేశం తర్వాత భారతదేశం అతిపెద్ద ఎగుమతి కేంద్రం (అమెరికా)తో వాణిజ్య వివాదం మరింత కొనసాగే అవకాశం ఉంది. అయితే, డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఒక ప్రశ్నకు సమాధానంగా భారత్‌పై మరిన్ని సుంకాలు విధించాల్సి వస్తే.. తాను ఖచ్చితంగా చేస్తానని, అలా చేయాల్సిన అవసరం లేకపోవచ్చునని పేర్కొన్నారు.

## వర్ష బీభత్సం.. రెండు రోజులు రెడ్ అలర్ట్..

# విద్యాసంస్థలకు సెలవు

**ముంబై:** ముంబైలో వరుసగా మూడవ రోజు సోమవారం కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ నగరంతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు రెండు రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసింది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. వాహనదారులు తెగ ఇబ్బందులు పడుతున్నారు. ముంబైలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ సోమవారం సెలవు ప్రకటించింది. భారీ వర్షం కారణంగా పలు రోడ్లు జలమయం అయ్యాయి. అంధేరి సబ్వే , లోఖండ్వాలా కాంప్లెక్స్ తదితర లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సబర్బన్ రైళ్లు 15 నుండి 20 నిమిషాలు ఆలస్యంగా నడుస్తున్నాయని అధికారులు తెలిపారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబైతో పాటు సమీప జిల్లాలైన థానే, రాయ్‌గడ్‌లలో మంగళవారం కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ముంబై నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి దృశ్యమానత తగ్గిందని, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిందని వాహనదారులు తెలిపారు. వర్షం కారణంగా పలు రోడ్లు నీట మునిగాయి. అంధేరి సబ్‌వే, లోఖండ్‌వాలా కాంప్లెక్స్ ప్రాంతాలలో నీరు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ముంబై జీవనాధారంగా పరిగణించే సబర్బన్ రైళ్లు




నెమ్మదిగా నడుస్తున్నట్లు అధికారులు, ప్రయాణికులు తెలిపారు. శనివారం నుండి నగరంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం ఉదయం 9 గంటల నుండి వర్షాల తీవ్రత మరింత పెరిగిందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌పై అభిశంసన!

న్యూఢిల్లీ: ఓట్ల చోరీ విషయంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమైన ఇండియా కూటమి.. మరో కీలక నిర్ణయం తీసుకునే యోచనలో ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ %+ఋఅవంష్ర ఖబఋతీ%పై అభిశంసనకు నోటీసులు ఇచ్చే దిశగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. తాజాగా.. ఓట్ల చోరీ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు ఇవ్వాలని, లేకుంటే దేశానికి క్షమాపణలు చెప్పాలని రాహుల్ గాంధీకి సీఈసీ అల్టిమేటం జారీ చేసిన సంగతి తెలిసిందే. లోక్‌సభ ఎన్నికలు, తదనంతరం జరిగిన పలు రాష్ట్రాల ఎన్నికల్లో.. ఓట్ల దొంగతనం జరిగిందని, లక్షల కొద్దీ ఓట్ల తొలగింపు ద్వారా బీహార్‌లోనూ ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో.. కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఘాటుగానే బదులిస్తోంది. తాజాగా సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి మరీ విపక్షాల ఆరోపణలను తిప్పి కొట్టారు.




వారం రోజుల్లో ఆరోపణలపై అఫిడవిట్‌ను సమర్పించాలని, లేకపోతే ఆరోపణలకుగానే పరిగణించి తదుపరి చర్యలకు వెళ్తామని.. లేకుంటే దేశానికి క్షమాపణలు చెప్పాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి అన్నారు. అయితే సోమవారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు.. సభల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఉపరాష్ట్రపతి అభ్యర్థి గురించి చర్చించేందుకు ఇండియా కూటమి నేతలు మల్లికార్జున ఖర్గే ఆఫీస్‌లో భేటీ అయ్యారు. ఈ క్రమంలో సీఈసీపై అభిశంసన అంశం ప్రస్తావనకు వచ్చినట్లు పలు జాతీయ మీడియా చానెల్స్ కథనాలు ఇచ్చాయి. అయితే.. ఈ భేటీ అనంతరం కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సయ్యద్ నసీర్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ.. "భేటీలో అలాంటిదేం ప్రస్తావనకు రాలేదన్నారు. ఒకవేళ అలాంటి అవసరమే పడితే.. కచ్చితంగా చేస్తాం. ప్రజాస్వామ్యబద్ధంగా మాకున్న అన్ని ఆయుధాలను ప్రయోగిస్తాం" అని స్పష్టత ఇచ్చారాయన. ఇదిలా ఉంటే.. సీఈసీ అనే రాజ్యాంగ హోదా ప్రతిష్టను జ్ఞానేష్ కుమార్ దిగజారుస్తున్నాడనంటూ విపక్ష పార్టీల ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఇవాళ ఆందోళనకు దిగాయి. బీజేపీకి సీఈసీ అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తక్షణమే ఆయన రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. దీంతో.. ఇండియా కూటమి సీఈసీపై అభిశంసన నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లే కనిపిస్తోంది.

# అందుకే భారత్‌పై సుంకాలు.. చైనా, ఈయూ దేశాలకు మినహాయింపు

రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లు జరుపుతుందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధంలో పరోక్షంగా ఆర్థిక సాయం అందిస్తోందని ఆరోపిస్తూ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ఏకంగా 50 శాతం సుంకాలు(25 శాతం పెనాల్టీతో కలిపి) విధించింది. ఈ నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా తప్పుబడుతూ.. అదే పని చేస్తున్న చైనా, ఈయూల విషయంలో మినహాయింపు దేనికని అమెరికాను నిలదీసింది. దీనికి తోడు చైనా విషయంలో ట్రంప్ ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంపైనా పలు అనుమానాలు వ్యక్తం చేసింది. అయితే.. అమెరికా చైనాను ఎందుకు మినహాయించింది? ఇండియాపై భారీ టారిఫ్‌లు ఎందుకు? అనే ప్రశ్నలకు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రుబియో వివరణ ఇచ్చారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ఈ ప్రశ్నలు ఎదురు కావడంతో ఆయన వివరణ ఇచ్చారు. "భారత్, చైనాలు రష్యా నుంచి చమురు కొనుగోలు జరిపే దేశాలే. ఆ రెండు మాస్కోకు ప్రధాన భాగస్వాములే. అందులో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు. కానీ, భారత్‌తో పోలిస్తే చైనా పరిస్థితులు అందుకు కాస్త భిన్నంగా ఉన్నాయి.. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసి లాభపడుతోంది. అదే రష్యా నుండి చమురు కొనుగొలు చేసి.. దాన్ని శుద్ధి చేసి ప్రపంచ మార్కెట్‌కు చైనా విక్రయిస్తోంది. ఒకవేళ.. చైనా మీద మీద గనుక అదనపు సుంకాలు విధించాల్సి వస్తే ఆ ప్రభావంతో ప్రపంచ చమురు ధరలపై



తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది" అని రుబియో వ్యాఖ్యానించారు. చైనాలో శుద్ధి అవుతున్న రష్యా చమురు గ్లోబల్ మార్కెట్‌లోకి వెళ్తోంది. ఒకవేళ చైనాపై అదనపు సుంకాలుగానీ, ఆంక్షలుగానీ విధించాల్సి వస్తే.. శుద్ధి చేసిన ఆ చమురు ప్రపంచ మార్కెట్‌కు అందదు. చమురు కొనుగోలు చేసే దేశాలు అధిక ధరలు చెల్లించాల్సి వస్తుంది. లేదంటే.. ప్రత్యామ్నాయ వనరులు వెతకాల్సి ఉంటుంది. అంతెందుకు.. చైనా నుంచి శుద్ధి చేయబడిన చమురును యూరప్ దేశాలే కొనుగోలు చేస్తున్నాయి. అదే సమయంలో.. యూరప్ దేశాలు స్వయంగానూ చమురు, సహజ వాయువును రష్యా నుంచి కూడా కొనుగోలు చేస్తున్నాయి. ఇంతకు ముందు.. చైనా, అమెరికాపై వంద శాతం సుంకాలు విధించాలనే సెనెట్ బిల్లు ప్రతిపాదనపై యూరోపియన్ దేశాలు పరోక్షంగా ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ ఆందోళన్నింటిని పరిగణనలోకి తీసుకునే ఆ పని చేయడం లేదు అని అన్నారాయన.

మరి ఐరోపా దేశాలపై సుంకాలు?

మరి రష్యా నుంచి చమురు, సహజ వాయువును కొనుగోలు చేస్తున్న యూరప్ దేశాలపై సుంకాలు విధిస్తారా? అనే ప్రశ్నకు రూబియో బదులిచ్చారు. యూరప్ నేరుగా ఆంక్షలు, సుంకాల విధింపు గురించి నా దగ్గర స్పష్టమైన సమాచారం లేదు. కానీ, పరోక్షంగా విధించే అవకాశాలు మాత్రం లేకపోలేదని అన్నారాయన. ఈ విషయంలో యూరోపియన్ దేశాలతో టిట్ ఫర్ టాట్ తరహా వాదనలు చేయడం నాకు ఇష్టం లేదు. కానీ, ఈ సమస్యను పరిష్కరించడంలో యూరోప్ నిర్మాణాత్మక పాత్ర పోషించగలదని మాత్రం నమ్ముతున్నా అని రుబియో అభిప్రాయపడ్డారు.

## విపక్ష ఇండియా కూటమి

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివ?

వచ్చే నెల 9న జరిగే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్‌డీఏ కూటమి తమ అభ్యర్థిని ప్రకటించిన విషయం తెలిసిందే. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67)ను తమ అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఎంపిక చేసినట్టు కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ ఆదివారం వెల్లడించింది. అయితే, విపక్ష ఇండియా కూటమి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే ఇవాళ విపక్ష కూటమి పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా తమిళనాడుకు చెందని డీఎంకే పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివ పేరును ఆ పార్టీ ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుతం డీఎంకే కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్‌డీయే ప్రకటించడంతో, అదే తమిళనాడు నుంచి డీఎంకే అభ్యర్థిని దించడం ద్వారా బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని విపక్ష కూటమి భావిస్తోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది

## 2040కల్లా జాబిల్లిపై త్రివర్ణ పతాకం



**ఇంటర్నెట్ డెస్క్:** 2040లో భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్టబోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు.

**శుక్లాపై చర్చ..ప్రతిపక్షాల వాకౌట్**

లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తి కాకముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు. సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.

## వారిని విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించండి



**ఇంటర్నెట్‌డెస్క్:** శిక్షణలో దివ్యాంగులై కోలుకున్న క్యాడెట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వం, భద్రతా దళాలు తమ స్పందనను తెలపాలని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. వారిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. వారిని డెస్క్ జాబ్ లేక రక్షణ సేవలకు సంబంధించిన ఇతర విధుల్లోకి తీసుకునేలా ఏదైనా పథకాన్ని తీసుకువచ్చే యోచన చేయాలని చెప్పింది. వివిధ సైనిక సంస్థల్లోని క్యాడెట్ల పరిస్థితులపై అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా తీసుకొని విచారణ జరిపింది. వారికి మరణం, వైకల్యం వంటివి సంభవిస్తే.. దానిని ఎదుర్కోవడానికి బీమా రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలించాలని, ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని కూడా పెంచాలని పేర్కొంది. గతంలో ఉన్నతస్థాయి సైనిక సంస్థలైన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ మిలిటరీ అకాడమీ వంటి వాటిల్లో శిక్షణ పొందిన క్యాడెట్ల సమస్యలపై వచ్చిన మీడియా కథనం ఆధారంగా ఈ విచారణ జరిగింది. దాని ప్రకారం.. 1985 నుంచి వైద్యపరమైన కారణాలతో 500 మంది క్యాడెట్లు విధులకు దూరమయ్యారు. వారికి వస్తోన్న ఎక్స్‌గ్రేషియాకు.. వైద్య బిల్లులకు పొంతన లేదని పేర్కొంది.

## లేహ్‌లో ఫుడ్ పాయిజనింగ్..

## 100 మంది బాలీవుడ్ ఫిల్మ్ వర్కర్లకు అస్వస్థత

**లేహ్ :** జమ్మూకశ్మీర్‌లోని లేహ్‌లో కలుషిత ఆహారం తిని 100 మంది సినీ కార్మికులు అస్వస్థత గురయ్యారు. ప్రస్తుతం ఆ ఫిల్మ్ యూనిట్ వర్కర్ల ఆరోగ్యం స్థిరంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. ఆదివారం రాత్రి వేళ ఎస్‌ఎన్ఎం ఆస్పత్రికి ఆ పేషెంట్లకు తీసుకువచ్చారు. తీవ్రమైన కడుపునొప్పి, తలనొప్పి, వాంతులు అవుతున్నట్లు ఆ వర్కర్లు ఫిర్యాదు చేశారు. బాలీవుడ్ సినిమా షూటింగ్ కోసం ఆ బృందం లేహ్‌లో ఉన్నది. ఆ కార్మికులు ఎవరూ స్థానికులు కాదు. ఆ లొకేషన్‌లో సుమారు 600 మంది భోజనం చేసినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఆహార శ్యాంపిళ్లను విశ్లేషణ కోసం సేకరించారు. ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు ఆస్పత్రి డాక్టర్లు చెబుతున్నారు. చాలా మంది రోగులను డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర్ తెలిపారు.

# 'తెలంగాణాలోనూ 'ఓట్ చోరీ'.. వారి భరతం పడతాం'

-మొదటిపేజీ తరువాయి

వెళ్లి చూసి కోటను కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని చెప్పాం. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం అందించింది. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారు. ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలా శాసనం

రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా తేల్చాం. విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపాం.

గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారింది.అందుకే చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపితే.. గవర్నర్ రాష్ట్రపతికి పంపారు.ఐదు నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా చేశాం.బహుజనుల కోసం బీజేపీ, బీఆర్ఎస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదు? బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, మోదీ కాదా?.



మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు.ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు?.నాగ్ పూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ లో బీసీలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించగలరా?. 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయి. మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు.

రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు.రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం మా బాధ్యత. సమస్య వచ్చినపుడు పోరాడేందుకు మీ నైతిక మద్దతు ఉండాలి.విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుంది. మీకు నాణ్యమైన చదువు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. మీరంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలి.

బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుంది.

విగ్రహాలు వర్ధంతులు, జయంతుల కోసం కాదు.. వారి స్ఫూర్తిని రగిలించిందుకే.అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం.మీ ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది, రాహుల్ గాంధీది. దొంగ ఓట్లతో, కుట్రలు కుతంత్రాల ద్వారా కాంగ్రెస్ మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ నాలుగు నెలల్లో కోటి ఓట్లు నమోదు చేసింది.

అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు.దొంగ ఓట్లతో మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. దేశ నలుమూలలా ఓట్ల చోరీ జరుగుతోంది.బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారు. బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చూపారు. ఈ కుట్రను రాహుల్ గాంధీ బయటపెట్టారు. తప్పు చేసినవారిని వదిలేసి తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది.ఇది ఎంతవరకు న్యాయం. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు. త్వరలో నేను, డిప్యూటీ సీఎం ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతు ఇస్తాం. అక్కడే కాదు.. ఇక్కడ కూడా ఓట్ల చోరీ చేసే కుట్ర చేస్తున్నారు. అందరం కలిసికట్టుగా ఓట్ల చోరీకి పాల్పడేవారి భరతం పడదాం' అని వ్యాఖ్యానించారు.

# రాజకీయ పార్టీల్లో అనిశ్చితి?

-మొదటిపేజీ తరువాయి

రోజుల్లో మారిన సమీకరణాలు వేరు. ఒక్కో ఇష్యూ తెరమీదకు వచ్చి అట్టే మాయమైపోతున్న తీరు పరికిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ఎంత త్వరగా మార్పులు సంభవిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ను ఏవిధంగా ముప్పుతిప్పలు పెడదామని చేసిన ప్రయత్నాలు వారికే చుట్టుకొని, చివరికి వారి సమస్యలు వారే పరిష్కరించుకునేందుకే తలప్రాణం తోకకు వచ్చినట్లయింది. పదేళ్లు పాలించిన ప్రభుత్వం, తమకు ఎదురులేదని, తాము తప్ప ఈ రాజ్యాన్ని పాలించే అర్హత ఎవరికి లేదని, ప్రజలకు వేరే ప్రత్యామ్నాయం లేదని విర్రవీగుతున్న సమయంలో, ఎవరూ ఊహించని ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. అధికార మత్తులో జోగుతున్న అప్పటి ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో తమ ప్రభుత్వంపై విశ్వాసం రోజు రోజుకు తిరిగిపోతున్నది అనే వాస్తవాన్ని గ్రహించలేకపోయారు. ఒకటి, రెండు రాజకీయ మార్పులు సూచనప్రాయంగా కనిపించినా, వాటిని పట్టించుకోలేదు. పర్యవసానంగా వెళ్ళూనుకొని ఉన్న భారీ వృక్షం ఒక్క గాలివానకు పడిపోయినట్లు పార్టీ కకావికలమైంది. ఆ వృక్షాన్ని నమ్ముకొని గూళ్లు కట్టుకొని జీవిస్తున్న కొన్ని పక్షులు విపత్తును ముందే గ్రహించి వేరే వృక్షాన్ని ఆశ్రయించగా, పసిగట్టలేని కొద్దిమంది మాత్రం అలాగే ఉండిపోయి పడిపోయిన శకలాలు మళ్ళీ జీవం పోసుకుంటాయేమోనని ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని అస్థిర పర్చడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోగా, వారికే భూమరంగ్ అవుతున్నాయి. పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు, కార్యకర్తలను, నాయకులను కార్యోన్ముఖులను చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. సమస్యల మీద సమస్యలు చుట్టుముట్టడంతో పాటు ఇంటిపేరు పెద్దాయనకు తలనొప్పిగా పరిణమించింది. పార్టీలో పెద్దాయన తరువాత తామే అంటూ ప్రత్యక్షంగా ఇద్దరు, పరోక్షంగా నలుగురు ఆధిపత్యం చెలాయించేందుకు పోటీపడుతుండడంతో పెద్దాయన వారిని ఏవిధంగా సంజాయించాలనే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికారంలో ఉండగా చిన్న సమస్యలుగా వీటిని గోటితో తీసివేసిన పెద్దాయనకు అధికారం కోల్పోయిన మరుక్షణం ఈ సమస్యలే పెనుభూతాలుగా మారాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఏవిధంగా మంత్రాంగం చేయాలనే విషయంలో పెద్దాయన ఫాంహౌస్ నుంచి సంధిస్తున్న ఒక్కో అస్త్రం కొద్దిదూరం ప్రయాణించి లక్ష్యాన్ని చేరుకునే లోపే అంతర్ధానం అవడం కనిపిస్తోంది.లిక్కర్ కేసులో జైలుకు వెళ్లివచ్చిన తరువాత వ్యక్తిగతంగా ప్రజల్లోకవిత ప్రాభవం ఈమేరకు ఉందని పెద్దాయన పరీక్షించేందుకు చేసిన ప్రయత్నం పార్టీలో వేరేలా ప్రకంపనలకు దారితీసింది. జాగృతి పేరుతో కవిత దూకుడు పార్టీలో కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. కొన్ని విషయాలపై పార్టీ నాయకులన్నా ముందే స్పందించడం, కార్యక్రమాల నిర్వహణతో కంటిగింపయ్యింది. ఒక దశలో పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లుగా భావించే ఒకరిద్దరు నాయకులపై చేసిన వ్యాఖ్యలు గందరగోళ పరిస్తితులకు దారితీశాయి. పార్టీ వీడి కొత్త కుంపటి పెట్టే అవకాశాలున్నాయని కూడా ఊహాగానాలు ఊపందుకున్నాయి.బీసీ రిజర్వేషన్లపై ఏకంగా 72 గంటల దీక్ష చేస్తానని ప్రకటించిన కవిత 24 గంటలు కాకముందే అకస్మాత్తుగా దీక్ష విరమించుకోవడం వెనుక పెద్దాయన ఆదేశాలున్నట్లు వార్తలు వచ్చాయి. అన్న చెల్లెళ్ళు రాఖీతో నైనా ఏకం అవుతారని భావించిన ఆ పార్టీ నాయకులు నిరాశకు గురయ్యారు. ప్రతీరోజు ఏదోవిధంగా వార్తల్లో వ్యక్తిగా మైలేజ్ అందుకున్న కవిత ఒక్కసారిగా మౌనం వహించడానికి కారణాలు ఏమై ఉంటాయనే విషయంలో చర్చ ఊపందుకుంది. ఆ తరువాత కొడుకు చదువుల కోసం 15 రోజులు అమెరికా ప్రయాణం పెట్టుకున్న కవిత తిరిగి వచ్చే వరకు పరిస్థితిపై వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు.మంత్రి పదవి కోసం అంగలారుస్తూ నోటికి వచ్చిందలా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. రోజు, రోజుకు కొత్త రకం గళం విప్పుతున్న కోమటిరెడ్డి ఎపిసోడ్ ఎలా ముగుస్తుందని చర్చ కాంగ్రెసులో అంతర్గతంగా జరుగుతోంది. కానీ ఒక్క అన్న తప్ప ఎవరూ ఈ విషయంలో నోరు మెదపడం లేదు. కోమటిరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి ఊకోబెడతారా.? లేక ఆయనే విసిగిపోయి ఊకుంటారా..? అని కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.కేసీఆర్ కు అనుంగు అనుచరుడైన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎటు వెళ్తాడో అనే ఎపిసోడ్ మాత్రం వారం రోజులు షేక్ చేసింది. బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన "గువ్వ"ల ఏ గూటికి చేరుతుందో అనే విషయంలో చర్చ ఊపందుకుంది. చివరకు ఊహించినట్లుగానే బీజేపీ లో చేరడంతో ఆ ఎపిసోడ్ కు తెరపడింది.బీజేపీలో అధ్యక్ష ఎన్నికలు పార్టీలో విభేదాలను బహిర్గతం చేశాయి. కట్టర్ హిందుత్వ వాది ఆయన రాజా సింగ్ ఈ పరిణామాలతో పార్టీకి రామ్.. రామ్ చెప్పాల్సివచ్చింది. బయటికి వచ్చిన రాజసింగ్ మళ్లీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా ఫలితం లేకపోవడంతో ఆయన అటు కాంగ్రెస్, బీఆర్ఎస్ లో చేరలేక, ఇటు బీజేపీకి దూరమై ఏకాకిగా మిగిలిపోయాడు.అధికార పార్టీ నుంచి ప్రతిపక్షాల వరకు అన్ని పార్టీల్లో బేధాభిప్రాయాలు, అభిప్రాయ బేధాలు పొడసొపుతూనే ఉంటాయి. కొన్ని వాటంతట అవే సద్దుమణుగుతాయి. కొన్ని నాయకత్వ చొరవతో పరిష్కారమవుతాయి. ఏదోవిధంగా వార్తలకు ఎక్కాలని, ప్రతీ రోజు తనపేరు మారుమోగాలని ఒకటి, రెండు మీడియాలో కామెంట్ చేయడం, సోషల్ మీడియాలో వైరల్ కావడం, వాటిపై విశ్లేషణలతో హైలైట్ కావడం, వాటిని ఆధారంగా చేసుకొని ప్రత్యేక ఇంటర్వ్యూలు ప్రసారం చేయించుకొని తమకుతామే పెద్ద నాయకుడిగా ఊహించుకోవడం పరిపాటిగా మారింది. తద్వారా కొన్ని పెయిడ్ మీడియా వ్యవస్థలు సొమ్ము చేసుకునేందుకు ఉపయోగించుకుంటున్నాయి.

# డైరక్ట్ ఫైట్‌కు దిగిన రాజగోపాలరెడ్డి

**నల్గొండ :** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలో ఫ్రస్ట్రేషన్ పీక్స్ కు చేరుకున్నట్లు కనిపిస్తుంది. తనకు మంత్రి పదవి దక్కకపోవడానికి అసలు కారణం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గట్టిగా భావిస్తున్నారు. కాంగ్రెస్ లో చేరిందే ఆయన మంత్రి పదవి కోసం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తనకు ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని గట్టిగా ఆశించారు. అందులోనూ కాంగ్రెస్ హైకమాండ్ తనకు అనుకూలంగా ఉందని ఆయన నమ్మి భారతీయ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి చేరారు. 2018 ఎన్నికల్లో మునుగోడు ఎన్నికల్లో గెలిచినా తర్వాత కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయాలను నిరసిస్తూనే ఆయన పార్టీ పదవికి రాజీనామా చేశారు. బీజేపీలో చేరి తిరిగి ఉప ఎన్నికల్లో పోటీ చేసినా గెలవలేకపోయారు. దీంతో ఆయన 2023 ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోయారు. అయితే తొలి విడత మంత్రివర్గం ఏర్పాటు సమయంలోనే తనకు మంత్రి పదవి వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశించారు. కానీ మరో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉంచడంతో మలి విడత మంత్రి పదవి వస్తుందని భావించారు. ఢిల్లీకి వెళ్లి తన పరిచయాలను ఉపయోగించి లాబీయింగ్ చేసుకుని మరీ వచ్చారు. తనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ తో పాటు తనకు కూడా మంత్రి పదవి దక్కుతుందని భావించారు. ఆఫ్ ది రికార్డుగా మాట్లాడుతూ తనకు హోం మంత్రి పదవి అంటే ఇష్టమని కూడా ఆయన వ్యాఖ్యానించారంటే మంత్రి పదవిపై ఎంత మక్కువో ఇలా చెప్పకనే అర్థమవుతుంది. అయితే అదే సమయంలో సీనియర్ నేత జానారెడ్డిపై కూడా ఆయన ఆరోపించారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుపడుతుంది జానారెడ్డి అని ఆయన కుండబద్దలు కొట్టి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే మలి విడతలోనూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. కానీ ఆయనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ కు మంత్రి పదవి వరించింది. ముగ్గురికి



మాత్రమే అవకాశం ఇచ్చింది. దీంతో ఆయన ఒకింత ఆగ్రహానికి గురయ్యారు. గత కొంతకాలంగా ఫ్రస్టేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావించకుండా విమర్శలు చేస్తున్నారు. ట్వీట్లు కూడా పెడుతున్నారు. కానీ తాజాగా రేవంత్ రెడ్డిపై విమర్శలను నేరుగా చేస్తున్నారు. బిల్లుల చెల్లింపులలో వివక్ష చూపుతున్నారంటూ ఆరోపించారు. పదవులు మీకే..పైసలు మీకేనా...అంటూ నిష్టూరమాడారు. పదవులు తీసుకోండి.. కానీ పనులు చేసిన కాంట్రాక్టర్లకు పైసలు ఇవ్వండి..అంటూ మా మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దంటూ వ్యాఖ్యానించారు. ఇంతకుముందు వరకూ రేవంత్ రెడ్డి పేరు ఎత్తకుండా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ఈ సారి మాత్రం నేరుగా ఆయన పేరు ప్రస్తావించి మరీ విమర్శలు చేయడం అధికార పార్టీలో చర్చనీయాంశమైంది. .. దీన్ని బట్టి చూస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇక నేరుగా వార్ కు సిద్ధమయినట్లే కనిపిస్తుంది. కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇవ్వకపోవచ్చన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు కనిపిస్తుంది. అందుకే ఏది ఏమైనా.. హైకమాండ్, పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నప్పటికీ అన్నింటికీ తాను సిద్ధంగానే ఉన్నట్లు ఆయన కనపడుతున్నారు. అందుకే తెగించి మాట్లాడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలే చెబుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆ వ్యాఖ్యలను పార్టీ క్రమశిక్షణ కమిటీ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన మీడియాకు చెప్పారు. అయితే క్రమశిక్షణ కమిటీ తీసుకునే నిర్ణయం కాదన్నది అందరికీ తెలుసు. ఇది పార్టీ హైకమాండ్ తీసుకోవాల్సిన నిర్ణయం. అది తేలాలంటే మరోమూడేళ్లు గడిచిపోవాల్సిందే తప్ప ఎటువంటి చర్యలుండవన్న ధీమా కోమటిరెడ్డి అనుచరుల్లో కనపడుతుంది. తర్వాత రాజెవరో? ఏమో? అన్న రీతిలో ఉంది.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి 5 వ వర్ధంతి వేడుకలు

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోనీ వై ఆర్ ఆర్ కాంప్లెక్సో సర్దార్ నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ శాసనసభ్యులు ఎడ్మ కిష్టారెడ్డి 5 వర్ధంతి కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్ పాల్గొని కిష్టారెడ్డి చిత్ర పటానికి పూలమాలతోనివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి సేవలను మరువ లేమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం గుప్తా సత్యం సింగిల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ మున్సిపాలి మాజీ వైస్ చైర్మన్ షాహిద్ బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మధు మనోహర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ భోజిరెడ్డి మాజీ కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి సైదులు గౌడ్ షాహిద్ కమ్యూనిస్టు నాయకులు మల్లయ్య పరశురాములు మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి సహాయం అందజేత

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడుగుల మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన పోలె మొగులయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. విషయాన్ని నర్సంపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ హనుమాన్ నాయక్ మరియు స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని సానుభూతి తెలుపుతూ 3000 మూడు వేల రూపాయల తో పాటు 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్దలు చేవ్వా కొండల్ రెడ్డి పోలె లక్ష్మయ్య ,పోలె ప్రశాంత్, వంగూరు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నిరసన దీక్ష




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం స్థానిక సమస్యల పై నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్ష కు ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నిరసన దీక్ష ప్రారంభించిన అనంతరం కమాన్ పూర్ మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వివిధ సమస్యలను తెలుపుతూ "ప్లే కార్డులను" ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము మాట్లాడారు. పాలకులు మారుతున్న ప్రభుత్వం మారుతున్నప్పటికి కమాన్ పూర్ మండల అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే కమాన్ పూర్ మండలం జనాభా పరంగా ఐదోవ పెద్ద మండలంగా ఉండేదన్నారు. మంథని నియోజకవర్గంలోనే దాదాపు 60 వేల ఓటర్లు కలిగి ఉండడంతో ఎక్కడ కమాన్ పూర్ మండలం నియోజకవర్గాల పునఃర్విభజన లో నియోజకవర్గంగా ఏర్పడుతుందోనని విభజించారన్నారు. మండలంలో వ్యవసాయ భూములకు వెళ్లే రహదారులను గుర్తించి మెటల్ రోడ్లు వేయాలన్నారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుండి ఆదర్శనగర్ అంబేద్కర్ విగ్రహం వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అఫ్ గ్రేడ్ చేయాలన్నారు. అలాగే మండలంలోని పలు అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలని, ఇందుకు సంబంధించి నిధులను ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబును కోరుతున్నట్లు వెల్లడించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, జంగపల్లి అజయ్, పిడుగురాళ్ల పోచం లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను అవమానించిన మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్‌ను సస్పెండ్ చేయాలి

**మొయినాబాద్ :** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డులో జాతీయ జెండాను అవమానపరచడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండిచారు. దీనికి కారణమైన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ కాజా మోహిన్దిన్ వెంటనే సస్పెండ్ చేయాలని మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నాకు దిగారు. కమిషనర్ డౌన్ డౌన్ భారత దేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే, ఏక్ దో తీన్ చార్ కమిషనర్ ను లాత్ మార్ , అంటూ నినాదాలు చేసారు. బీజేపీ నేతలు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితమే అన్నా రు. ప్రభుత్వ అధికారిగా పని చేస్తూ జాతీయ జెండాను అవమానపరచడం చాలా సిగ్గుచేటు. బాధాకరమైన విషయమని ఇలాంటి వ్యక్తులను వెంటనే నిధుల నుండి బహిష్కరించాలని వారు డిమాండ్ చేశారు భారతదేశంలో పుట్టి ప్రభుత్వ అధికారి జాతీయ జెండాను అవమాన పరుస్తూ 12 గంటలకు జాతీయ జెండాను ఎగరవేయ కపోవడం అవమానించడమే అని అన్నారు. జాతీయ జెండాను అఫ్టాల్ జెండా అని ఎలా సంబోధిస్తారు రని నిలదీసారు. ఈ దేశంలో పుట్టి ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న కమిషనర్ అహంకార ధోరణికి ఇది నిదర్శనం అని బిజెపి నాయకులు మండిపడ్డారు . స్వతంత్ర దినోత్సవం నాడు జరిగిన ఘటనపై మున్సిపల్ ఉన్నతాధికా రులు,జిల్లా కలెక్టర్ విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్ సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలోపెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.

# మహాత్ముని విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ

## దుండుగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ కు వినతి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యఅని వెంటనే మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజరైన బచ్చు రామకృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో సమావేశమై. అక్కడినుండి బైక్ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బానిసత్వంలో మగ్గుతున్న దేశ పౌరులకు స్వేచ్ఛ వాయువులు అందించేందుకు స్వతంత్ర పోరాటం జరిపి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. అందరి కోసం పనిచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అన్నారు. రమేష్ బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం బాధాకరమన్నారు. ప్రభుత్వం అక్టోబర్ రెండవ తేదీ వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో జనార్ధన్ రెడ్డికి ఆర్యవైశ్య మహాసభ నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా దోషులను కఠినంగా శిక్షించాలని, విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప శీను, అదనపు కార్యదర్శిచిగుళ్ల పల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, వెల్దండ శాఖ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, వంగూరు శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, చారకొండ కార్యదర్శి పరమేష్, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బీచనీ బాలకృష్ణన,వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరు విరేష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు కృష్ణయ్య నాయకులు గందె రవి, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, కంది ప్రవీణ్, మా చిట్టి అశోక్, నారాయణ రాజు, గుబ్బ కిషన్, కల్వ ఆంజనేయులు, సంబు తరుణ్, అప్పాయిపల్లి శ్రీనివాస్, ఆకుతోట రవికుమార్, గోవింద శ్రీనివాస్, సామల నరసింహా, జూలూరు ప్రకాష్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరాణం అసోసియేషన్, డిగార్డిగేటర్స్ అసోసియేషన్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆందోళనకు మద్దతు మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య పట్టణ, మండల, డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్, బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. వివిధ పార్టీల నాయకులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, రేష్మా నజ్నిన్, బాబీ దేవ్,రవి గౌడ్, శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు మద్దతు ప్రకటించడంతోపాటు విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రైతులు ఆందోళన చెందొద్దు

**ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపు.**
**నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ.ఆగస్టు 26న విదేశాలలో ఉద్యోగ అవకాశాల పై యువతకు అవగాహన కల్పన.యూరియా ఇందిరమ్మ ఇండ్లు, యువతకు ఉపాధి తదితర అంశాల పై పత్రికా సమావేశం.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**





**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, ఆగస్టు 18:**గత సంవత్సరం కంటే జిల్లాలో6000 మెట్రిక్ టన్నులు అధికంగా నేటికీ రైతులకు యూరియా సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, టామ్ కామ్, ఏటిసి/ఐటిఐ సీట్ల లభ్యత, టాస్క్, ఎన్.ఎ.సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ**

ప్రస్తుత వానాకాలం సీజన్ లో గత సంవత్సరం కంటే నేటికీ 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అధికంగా సరఫరా చేశామని అన్నారు. మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల, ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి వస్తాయని అన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెచ్చుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్ర లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళ్తుందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పటి వరకు 3926 లబ్దిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని, 1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు.ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయని అన్నారు.పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరుపేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు.మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించామని, ఇసుక, మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని, మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని, మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.న్యాక్ కేంద్రం ద్వారా వినోద రంగంలో మూడు నెలల అందిస్తున్నామని, దీనికి చెల్లించాల్సిన ఫీజులో జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాక్ కేంద్రం ద్వారా కోర్సులు నేర్చుకున్న యువతకు మల్టీనేషనల్ కంపెనీలలో 3 నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభిస్తున్నాయని, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాసైన నిరుద్యోగులు ముందుకు వచ్చి కోర్సులకు టాస్క్ కోర్సులలో రిజిస్టర్ కావాలని అన్నారు.ఐటిఐ, ఏటీసీ కేంద్రాలలోఅవసరమైన ఆధునిక యంత్రాలను అందుబాటులో పెట్టామని, ఈ కోర్సులలో సీటు కోసం ఆగస్టు దరఖాస్తుల స్వీకరిస్తామని, టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీ కేంద్రాలను నడుపుతున్నామని, ఈ కోర్సులు చేసిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా, 2 దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**యువత ఆయన ఆదర్శంగా తీసుకోవాలి**

**సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలోనీ బస్టాండు ఆవరణంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు కొట్రా, కుప్పగండ్ల, కంటోన్ పల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వెల్దండ మండల వ్యాప్తంగా బహుజనుల విప్లవ వీరుడు యోధుడు, గోల్కొండ మహా చక్రవర్తి ,నిరంతరం బహుజనుల హక్కుల కోసం పోరాడిన అమరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మా ఘన నివాళులు అర్పించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్ గౌడ సంఘం నాయకులు, యువకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అభిమానులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో వేపూరి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతు మరణించారు.విషయం తెలుసుకున్న చౌదర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య,మాజీ ఎంపిటిసి పెంటమ్మ, మాదుగుల రామస్వామి,బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతునికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో.మృతుని కుటుంబానికి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణ శ్రీను, మల్లయ్య, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## ముఖ్య మంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

**పుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ గ్రామ పంచాయతీకి చెందిన జంగిలి వసంత కి ముఖ్యమంత్రి సహాయ ద్వారా మంజూరైనా 25,500/-రూపాయల చెక్కు ను సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి జంగిలి ఆనంద్ బాధితురాలు వసంత కి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్,మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజు, బీఆర్ఎస్ నాయకులు మాడుగుల శంకర్, ప్రవీణ్, సత్యం,పోలే అశోక్ రవి ఈడుదులపల్లి శ్రీనివాస్, వెంకట్ రామచంద్రయ్య సంజీవ రాజు దాసు జగన్ రామస్వామి, ఆగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి కలెక్టరేట్** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బండి సతీష్ అనే వ్యక్తి సోమవారం కలెక్టరేట్లో, కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న సమయంలో, ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు.సతీష్ తండ్రి మధునయ్య కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేటలో ప్రాథమిక పాఠశాలలో గత 45 సంవత్సరాలుగా పార్ట్ టైం స్వీపర్గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున తన తండ్రి విధి నిర్వహణలో విషపురుగు కాటు వేయడంతో అస్వస్థతకు గురై కరీంనగర్ ఆస్పత్రులో చేర్పించామని, ఆరోగ్యం విషమించడంతో, 29 తేదీన వరంగల్ ఎంజీఎంకి తరలించగా, చికిత్స పొందుతూ, అక్కడే మృతి చెందాడని. విధి నిర్వహణలో చనిపోవడంతో, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల ఆవరణలో మృతదేహంతో,మృతుని బంధువులు ఆందోళన చేపట్టడంతో, అధికారులు ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని మాట ఇప్పిచ్చినప్పటికీ ఇంతవరకు నెరవేర్చకపోను,ఆఫీసుల చుట్టూ తిప్పించు కుంటున్నారని ప్రజావాణి ఫిర్యాదులో సతీష్ పేర్కొన్నాడు. అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ న్యాయం జరగడం లేదని, ఆందోళన చెంది కలెక్టరేట్లో నిర్వహిస్తున్న, ప్రజావాణికీ వెంట తెచ్చు కున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఒకసారి జరిగిన హఠాత్పరిణామానికి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది,కలెక్టరేట్ ఆవరణం ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన అధికారులు 108 కి ఫోన్ చేసి చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.

# జి.యం.కార్యాలయంలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం



**అగ్నిధార న్యూస్ రామగిరి :** సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3,ఏపీఏ ఏరియా జి.యం. కార్యాలయ ఉద్యోగులకు సోమవారం నాడు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేశారు.

**ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ...**

ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు.జి.యం. కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా పరోక్షంగా సంబంధం ఉంటుందని, గనుల కార్యకలాపాలకు సంబంధించి దిశానిర్దేశం జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల ద్వారా జరుగుతుందని, కావున హెూదాకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితోనాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. తదుపరి సంస్థ అభివృద్ధికి సంబంధించి హాజరైన ఉద్యోగుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పిఆర్ టి యు మహా ధర్నాగోడపత్రిక ఆవిష్కరణ




**అగ్నిధారన్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్ లో తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమం గోడపత్రికను సోమవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు నాయకులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు,ఈ సందర్భంగా పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు యాదవులు మాట్లాడుతూ సిపిఎస్ వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతునందున రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు,సిపిఎస్ ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్ లో తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలిపారు.కార్యక్రమంలో పిఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నర్సింలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఖైరత్ అలీ, మండల కార్యదర్శి పాండు రంగారెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఉన్న నీటిని తొలగించిన మున్సిపల్ సిబ్బంది :



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రామగుండం రెండో డివిజన్ సింధూర కాలేజీ, బచ్పన్ స్కూల్ పరిధిలోని రోడ్డుపై నీరు నిల్వ ఉండి ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని రాత్రివేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వెంటనే నీటిని తొలగించాలని కాంగ్రెస్ పార్టీ రెండో డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి రవి సోమవారం చరవాణిలో రామగుండం కార్పొరేషన్ అధికారులను కోరారు. వెంటనే స్పందించిన రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, శానిటేషన్ అధికారి ఉమామహేశ్వర్ తో కలసి జంగాలపల్లి రోడ్లపై నిలిచిన ప్రాంతాలను పరిశీలించి. మున్సిపల్ సిబ్బందికి నీటిని తొలగించాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది వెంటనే రోడ్లపై నిలచి ఉన్న నీరును పారలతో కాలువలు తీసి తొలగించారు. అందుకు స్థానిక ప్రజలు డివిజన్ అధ్యక్షుడు రవికి మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తపస్విని కిడ్స్ ప్లే స్కూల్లో నేతాజీ వర్ధంతి

చిన్నారుల ముచ్చటైన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి

ఆజాద్ హింద్ సైన్యం స్థాపనతో

విప్లవోత్సాహం రగిలించారు నేతాజీ

నేతాజీ జీవితం యువతకు

మార్గదర్శకం ప్రధానోపాధ్యాయులు




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో తపస్విని కిడ్స్ ప్లే స్కూల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రీ ప్రైమరీ తరగతి చిన్నారులు నేతాజీ వీరత, త్యాగాలను ముచ్చటగా వివరించి అందరినీ అలరించారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరంలో విప్లవ స్ఫూర్తిని రగిలించిన మహానుభావుడని పేర్కొన్నారు. గాంధీజీ అహింసా సిద్ధాంతం ఒక వైపు ఉంటే, మరోవైపు నేతాజీ సైనిక దృక్పథంతో యువతను సమరరంగంలోకి దింపారని చెప్పారు. బ్రిటిష్ విధానాలకు వ్యతిరేకంగా ఆయన స్థాపించిన 'ఆజాద్ హింద్ ఆర్మీ'లో వేలాది మంది యువత పాల్గొన్నారని గుర్తు చేశారు."మీరు రక్తం చిందించండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అన్న నేతాజీ నినాదం ఆ కాలంలో దేశవ్యాప్తంగా యువతలో జ్వాలలు రగిలించిందని, ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకమని రామకృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు వరలక్ష్మీ, స్వప్న పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నపాటి చినుకులకే నడి రోడ్డుపై నీటి కుంట

- గ్రామంలో పడకేసిన పారిశుద్ధం



**అగ్నిధార న్యూస్ మంథని :** సిబ్బంది నిర్లక్ష్యమా లేక గ్రామాధికారి పర్యావేక్షణ సరిగా లేకపవడంతోనా..? గ్రామంలో చిన్న పాటి చినుకుకే రోడ్డుపై కుంటలా నీటి నిల్వలు దర్శనం ఇస్తున్నాయి.. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో చిన్న పాటి చినుకు పడిన వర్షపు నీరు రోడ్లపై నిలిచి ఉంటుంది. గ్రామంలో మురికి కాలువలు లేక ఇండ్లలోని వృధా నీరు కూడా రోడ్లపైకి వచ్చి నీరు నిలుస్తూ ఉంటున్నందున గ్రామ ప్రజలు నీటిలో నుండి నడవడానికి ఇబ్బందులకు గురవుతూ అనారోగ్య పాలవుతున్నారు. వర్షాకాలం మొదలై ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి కాకూడదు అని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసిన గ్రామ స్థాయిలో అవి ఏవి కూడా అమలవటం లేవు. వర్షాకాలం మొదలై ఇన్ని రోజులు గడిచిన గ్రామంలో ఇప్పటి వరకు కూడా దోమల నివారణకు ఫాగింగ్ చేయకుండా నిర్లక్ష్యంగా ఉండటంతో దోమల కాటుకు ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రజలు గ్రామంలోకి వచ్చే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా పిచ్చి గడ్డి మొక్కలు బాగా ఉండటంతో రాత్రి సమయంలో విషపురుగులు ఏవి వచ్చిన ప్రమాద బారిన పడే అవకాశం పోలేదు.తక్షణమే గ్రామంలో మురికి కాలువలు ఏర్పాటు చేసి ఇండ్లలోని నీరు , వర్షపు నీరు రోడ్లపై నిలువ కుండ చూడాలని, గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చేపించాలంటు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విధి నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ





**అగ్నిధార న్యూస్, (రామగుండం):** ప్రమాదాలకు అనారోగ్యానికి గురి కాకుండా పారిశుధ్య సిబ్బంది విధి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ సూచించారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుద్ధ్య సిబ్బందికి ఆమె రెయిన్ కోట్లను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది భద్రత కోసం అందజేసిన వ్యక్తిగత రక్షణ కిట్ ఉపయోగించడంతో పాటు వర్షంలో రెయిన్ కోట్లను కూడా తప్పనిసరిగా ధరించాలన్నారు.నాణ్యత లో రాజీ పడకుండా గతంలోకంటే మన్నికైన రెయిన్ కోట్లను తెప్పించి పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. నగరంలో వర్షాలు విపరీతంగా కురుస్తున్న దృష్ట్యా అంటువ్యాదులు ప్రబలకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్య నిర్వహణ మరింత పకడ్బందీగా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ డి ఇ శాంతి స్వరూప్,సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్,జూనియర్ అసిస్టెంట్ శంకర్ స్వామి పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్ :శంకర పట్నం ఆగస్టు/ 18/08/2025** భారత తొలి తెలుగు విప్లవ వీరుడు, మొదటి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని శంకరపట్నం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి పూల మాల వేసి నివాళు అర్పించారు ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేళ ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతు సామాజిక సమానత్వం, బహుజనులకు రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శమని కొనియాడారు. తన పోరాటాలతో పాలకులను గడగడలాడించిన ఆ మహనీయుడని అన్నారు.నాడుగోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని సాటిలేని యుద్ధ నైపుణ్యాలతో బహుజనులను కులవృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు. బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న గౌడ్ పీడిత జనుల కోసం ఆత్మ గౌరవం కోసం తన సర్వస్వాన్ని తారపోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న పాలనకు ఎదురండి అణగారిన వర్గాల అభ్యున్నతకి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణం సామాజిక రాజకీయ సమానత కోసం కృషి చేసిన వీరుడు సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు పాల్గొన్నారు.

## రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 157వ జయంతి ఆగస్టు 22న



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మహనీయుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి 157వ జయంతి వేడుకలు ఆగస్టు 22న వనపర్తి రెడ్డి సేవా సమితి కళ్యాణమంటపంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వృత్తి విద్యా కోర్సులు (బి.టెక్, ఎంబిబిఎస్ బీడీఎస్ , ఏజి బిస్సీ, యు జి , పీజీ తదితర) చదువుతున్న విద్యార్థి విద్యార్థినులకు ఉపకార వేతనాలు అందజేయనున్నామని చెప్పారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులను, ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించనున్నట్టు తెలిపారు.రెడ్డి సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాల కోసం 9440930418 నంబరును సంప్రదించాలని సూచించారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కేశవపట్నం విద్యార్థులు



**అగ్నిధార శంకరపట్నం ఆగష్టు/18** శంకరపట్నంబిమండల కేంద్రంలోని కేశవపట్నంఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు సానియా, ఆది దుర్గ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ నెల 16న కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 18 నుండి 19 తేదీలలో రంగారెడ్డి జిల్లా గురుకుల విద్యాపీట్ హైస్కూల్ ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు సుభాష్, రాజకుమార్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనిత.గ్రామస్తులు తణుకు ఓంకార్ షేట్, గాజుల శ్రీనివాస్ ,జాతీయ క్రీడాకారుడు సంపత్. ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా డాక్టర్ ఉప్పల అనిల్ జన్మ దిన వేడుకలు



**అగ్నిధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కుమారుడు డాక్టర్ ఉప్పల అనిల్ జన్మదిన వేడుకలు హైదరాబాదులోని ఆయన నివాసంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలి

## అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్


**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్య అతితులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ మొఘల్ రాజులను ఎదుర్కొని, అప్పుడు ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం సర్వాయి పాపన్న గౌడ్ జయంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ను ఇండియన్ రాబిన్ హుడ్ గా అభివర్ణించారు. ధనవంతులను దోచి పేద అణగారిన వర్గాలకు పంచిపెట్టారని గుర్తుచేసారు. వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై నేడు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసుకున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



వరంగల్ జిల్లాలో శిథిలావస్తలో ఉన్న సర్వాయి పాపన్న కోటను అభివృద్ధి చేసేందుకు రూ. 4.7 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు. అదేవిధంగా జనగామ జిల్లా పేరు ను సర్వాయి పాపన్న పేరుగా మార్చారాలని ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి పట్టణంలో బి.సి వసతి గృహం అద్దె భవనాల్లో కొనసాగుతుందని, ప్రభుత్వం ద్వారా 1.5 ఎకరాల స్థలం కేటాయిస్తే మంచి వసతి గృహం నిర్మాణం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ ను కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వనపర్తి గద్దర్ రాజారాం సర్వాయి పాపన్న గౌడ్ పై పాడిన పాట అందరిని ఆకర్షించింది.ఆర్డీఓ సుబ్రమణ్యం, బి.సి.సంక్షేమ శాఖ అధికారి పాండు, జిల్లా అధికారులు, సంఘ నాయకులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# వనపర్తి ప్రజల్లో అసంతృప్తి కాంగ్రెస్ పాలనపై గగ్గోలు






**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా రాజకీయ సమీకరణాలు గత ఎన్నికల్లో ప్రత్యేకమైన మలుపు తిరిగాయి. చిన్నారెడ్డికి ఎదురైన చిక్కుల కారణంగా ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తూడి మేఘారెడ్డికి టికెట్ ఇచ్చింది. అదే సమయంలో అధికార ప్రభుత్వానికి వ్యతిరేకంగా గాలి వీయడంతో కాంగ్రెస్‌కు బలమైన అనుకూల వాతావరణం నెలకొంది, దాంతోపాటుగా నిరంజన్ రెడ్డి పైన అనేక నిందలు, ఆరోపణల ఫలితంగా, కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూల వాతావరణ నెలకొంది. మేఘారెడ్డి విజయంతో కాంగ్రెస్ స్థానికంగా బలపడింది.అంతేకాదు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై ఉన్న నిందలు కాంగ్రెస్‌కు పెద్ద తలనొప్పిగా కాకుండా ప్లస్ పాయింట్‌గా మారాయి. ఈ అంశాన్ని సద్వినియోగం చేసుకుంటూ కాంగ్రెస్ స్థానికంగా ఆధిపత్యాన్ని సాధించగలిగింది.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తయినా, పాలనలో అనేక లోపాలు ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సరిగా జరగకపోవడం, పారిశుద్ధ్యం కుంటుపడడం, మౌలిక సదుపాయాలు మెరుగుపడకపోవడం ప్రజల్లో ఆవేదనను కలిగిస్తున్నాయి.రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం, రైతు బంధు రైతు భరోసా నిధులు సక్రమంగా అందకపోవడం వల్ల కౌలు రైతులు, చిన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో వ్యాపార రంగం, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ పూర్తిగా కుంగిపోవడంతో స్థానిక ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. నిరుద్యోగ సమస్య పెరిగి యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అంశాన్ని వివాదాస్పదంగా మార్చడంతో పాలన గాడితప్పిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కఠిన పరీక్ష ఎదురవుతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# జనరిక్ మందుల ప్రమోషన్ కై చర్యలు తీసుకోవాలి

**జనరిక్ మందులు వ్రాయని డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి.**

**హనుమకొండ కలెక్టర్ కు పిర్యాదు చేసిన తెలంగాణ హాస్పిటల్స్, పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి.**

**అగ్నిధారన్యూస్ హన్మకొండ** ప్రజా ఆరోగ్యం కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మందుల వినియోగం, ప్రజా ఆరోగ్యం, డాక్టర్ల పనితీరుపై శ్రద్ధ తీసుకోవడం లేదని, జనరిక్ మందులు వ్రాయడం, ఇతర ప్రజా ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం విడుదల చేసిన జి.ఒ లను అమలు చేయాలని తెలంగాణ హాస్పిటల్స్ - పేరెంట్స్ కోఆర్డినేషన్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు బి. సతీష్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ సంయుక్తంగా సోమవారం హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఇచ్చిన పిర్యాదులో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2011 లో జారీ చేసిన జి.ఒ.ఎం.ఎస్ నంబర్ 54, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2016 లో జారీ చేసిన అతిసాదారణమైన నోటిఫికేషన్ పార్ట్ 3, సెక్షన్ 4 ప్రకారం మెడికల్ కౌన్సిల్ లో రిజిస్టర్ అయిన ప్రతి డాక్టర్ వారు వ్రాసే మందులను జనరిక్ పేర్లతో మాత్రమే వ్రాయాలని నిబంధన ఉన్నప్పటికీ చాలా మంది డాక్టర్లు వ్రాయడం లేదని ఆ పిర్యాదు లో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే డాక్టర్లపై, హాస్పిటల్స్ పై వృత్తిపరమైన చెడు ప్రవర్తనకు పాల్పడి నందుకు క్రమశిక్షణ చర్యలతో పాటు, అపరాధ రుసుము వేసి చర్యలు తీసుకునే అధికారం ఉన్నతాధికారులకు ఉందని నిబంధనలు ఉన్నపటికీ అలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, ఎంసిఐ నిబంధనల ప్రకారం వివిధ ప్రజా ఆరోగ్య సమస్యలు, జనరిక్ మందుల వినియోగం కోసం ప్రజలను చైతన్యం చేయడంతో పాటు, అమలు తీరుపై సమీక్ష జరపడం కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్ హెూదాలో జిల్లా స్థాయి కమిటీ (డి ఎల్ సి) నియమించాలని సూచనలు ఉన్నపటికీ అలాంటి కమిటీ నియమించలేదని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వెంటనే పేరెంట్స్, అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఫార్మసీ కంపెనీలతో కుమ్ముక్కైన డాక్టర్ల దోపిడీని అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో బి ఎల్ ఎఫ్ నాయకులు ఐతం నగేష్, న్యాయవాదులు మొగిలయ్య, ఎగ్గడి సుందర్ రామ్ లు పాల్గొన్నారు.



## ఘనంగా..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఆగస్టు 18** మందమర్రి పట్టణంలోని,పాత బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,375 వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా..జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు మడిపల్లి వెంకటేశ్వర గౌడ్స్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని,అలాగే బీసీ కార్పొరేషన్ చైర్మన్ మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో.. రాష్ట్రవ్యాప్తంగా గౌడ సోదరులు పెద్ద ఎత్తున జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని,కిలాస్పూర్ గ్రామంలో 18.08.1650లో జన్మించడం జరిగిందని,గోల్కొండ కోట నేలిన తొలి బహుజన మహా రాజు అని రాజ్యాధికారం కోసం సామాన్యుడు ఆలోచించడానికి సాహసించని రోజులలో ఏకంగా గోల్కొండ రాజ్యాన్ని ఏలిన గొప్ప మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని,12 మందితో..ప్రారంభించిన సైన్యం 12000 మంది సైన్యాన్ని తయారుచేసిన గొప్ప పోరాటయోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రతి ఒక్కరూ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని,ఈ సందర్భంగా.. తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో.. వడ్లకొండ కనకయ్య గౌడ్ బుర్ర ఆంజనేయులు గౌడ్, వేణు గౌడ్,పోతునూరి ప్రభాకర్ గౌడ్,బండి శంకర్ గౌడ్,కత్తి నరసయ్య గౌడ్, నోముల వెంకన్న గౌడ్, దూలం రవి గౌడ్, వడ్లకొండ రంజిత్ గౌడ్,నోముల పోచ గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్, గుడిసెల శంకరయ్య, పంజాల రాజయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్,జగదీష్ గౌడ్,రాజ్ కుమార్ గౌడ్,శేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ డిపార్టుమెంటల్ కమిటీ సమీక్ష సమావేశాలు.

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఆగస్టు 18**సింగరేణి సంస్థ సి ఎం.డీ ఎన్. బలరాం ఆదేశాల అనుసారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో..మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాలు నిర్వహించడం జరుగింది.ఈ కార్యక్రమంలో.. భాగంగా,మందమర్రి ఏరియాలోని,కె కె ఓ సి పి గని లో ఏరియ ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఆర్.విజయ ప్రసాద్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులైన బాలాజీ భగవతి జా (డి.జీ.ఎం ఈ అండ్ ఎం), ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్ డీ.జీ.ఎం (ఎఫ్ ఏ),ఎస్. శ్యాంసుందర్ (పర్సనల్ మేనేజర్) కె.కిరణ్ కుమార్,ఎస్.ఇ,(ఐ. ఈ),మందమర్రి ఏరియ కేకే ఓ సి పి గని మొదటి, రెండవ,మూడవ షిఫ్ట్ ల లో ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్టెంటల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో.. కంపెనీ యొక్క ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను,ఓపెన్ కాస్ట్ మరియు భూగర్భ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ మరియు ఫైనాన్సు విషయాలను విపులంగా చర్చించారు.అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు మరియు కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ యొక్క లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు.గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని,తమ యొక్క పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్య సాధన సులువు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో.. సీ.ఎం ఓ ఏ ఐ,ఎస్. రమేష్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ కుమారస్వామి, బాలాజీ భగవతి జ (డి.జీ.ఎం ఈ ఎం), ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్,డీ.జీ.ఎం (ఎఫ్ఏ), ఎస్.శ్యాంసుందర్ (ఏరియా పర్సనల్ మేనేజర్),కె. కిరణ్ కుమార్,ఎస్.ఇ,(ఐ. ఈ),కేకే ఓ సి పి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య,కేకే ఓ సి పి ఇన్చార్జ్ మేనే,జర్ శ్రీధర్ గౌడ్, సంక్షేమ అధికారి సందీప్,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించిన టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు



**అగ్నిధార న్యూస్ (రామగుండం) :** రామగుండం కార్పొరేషన్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల / కళాశాల విద్యార్థినిలు ఇటివలే ప్రకటించిన పదవ తరగతి ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించినందుకు సోమవారం రోజున తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు ప్రిన్సిపాల్ ను మర్యాద పూర్వకంగా కలిసి సావిత్రిబాయిపూలే చిత్రపటం ఉన్న టి జి పి ఏ మెమెంటో తో సత్కారం చేసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా ఇంచార్జీ మరియు పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ సిలుముల సంజీవ్, టి జి పి ఏ జిల్లా నాయకులు పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి కార్యవర్గ సభ్యులు గుండేటి శ్రీనివాస్, బోధన, బోధనేతర తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

**ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అచ్చంపేటనియోజకవర్గంలోని చారకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కె ఆర్ కె ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు నిరాశకు గురి కావొద్దు అన్నారు అని భరోసా కల్పించారు.పది సంవత్సరాలు అధికారం అనుభవించి పార్టీ మారిన వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. స్థానిక ఎన్నికలో గ్రామాలలో కార్యకర్తలు సమిష్టి గా పని చేసి బిఆర్ఎస్ పార్టీ నీ గెలిపించుకోవాలి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, మాజీ సర్పంచ్ యాతం శ్రీను, కల్వకుర్తి బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, కమలాకర్ రావు, సలీం గజ్జ యాదయ్య, జంగయ్య, రమేష్, జగపతి, తిరుపతయ్య, శ్రీరాములు, చండీశ్వర్ గౌడు బిక్షపతి, రియాజు శేఖర్, రామస్వామి, రామకృష్ణ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిధార
http://www.agnidharanews.com

# ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి**
**రంగు సత్యనారాయణ గౌడ్**
**కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ**
**ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** ధీరత్వానికి ప్రతీక, పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలను కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణం అని అన్నారు. సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని అందరం ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్వాయి పాపన్నకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, గౌడ సంఘం మహిళ నాయకురాలు పొన్నం లత, పడాల మేఘన, ఏఎంసీ డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇక్బాల్ , బొల్లపల్లి శంకర్ గౌడ్, కిషన్ రెడ్డి, పిల్లి శేఖర్, శవ శంకర్, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, అనవేన లక్ష్మీరాజం, తీగల రాజయ్య గౌడ్, కమ్మగోని మల్లయ్య గౌడ్, ముత్యం తిరుపతి గౌడ్, నవునూరి నర్సాగౌడ్, కోల నర్సాగౌడ్, బోనాల సత్యం, వెంగలి రాజయ్య గౌడ్, బొల్లపల్లి లక్ష్మయ్య గౌడ్, జంగిలి కుమార్, గెల్లి లింగయ్య, కొలిపాక రాజయ్య, చిప్పకుర్తి కనకయ్య, మల్యాల విజయ్ గౌడ్, మల్యాల మహేష్ గౌడ్, ఇరుగురాల రాజు, ఇరుగురాల సంతోష్, నారగోని సతీష్ గౌడ్, మల్యాల సంతోష్ గౌడ్, కాడిపల్లి సుమన్, చాట్ల గట్టయ్య, మల్యాల చిన్న తిరుపతి, గడ్డం రాజ మహేందర్, గ్రపల్లి వెంకన్న, దాసరి రామస్వామి, బత్తిని శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి





**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**
**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి**
**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఠాకూర్**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):** బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన పోరాటంలో బీసీలంతా కాంగ్రెస్ కు అండగా ఉండాలని రామగుండం ఎమ్మెల్యే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. సోమవారం రోజున హైదరాబాదులో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , పలు శాఖల మంత్రులు, సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో కల్సి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని మాట్లాడారు. సర్దార్ పాపన్న ఆత్మగౌరవం, ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిన అంకితభావం గురించి ప్రస్తావించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల సాధనకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బీజేపీ పై పోరాడుదామన్నారు. మతం సాకుతో బీజేపీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటోందని, 56 ఏళ్లుగా లేని మతం సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోందన్నారు. బీసీ రిజర్వేషన్లకు మతం సమస్య కాదు బీజేపీ మనస్తత్వం సమస్య అని అన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తర ప్రదేశ్ లో లేని రిజర్వేషన్లలో మత సమస్య తెలంగాణలో మాత్రమే బీజేపీకి ఎందుకు కనిపిస్తోందని ప్రశ్నించారు. చట్టంలోనే లేని మత రిజర్వేషన్ బీజేపీ తత్వంలో ఎందుకు ఉందో బహుజనులు ఆలోచన చేయాలని హితవు పలికారు. రాహుల్ గాంధీ మాటే శిలాశాసనంగా రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేసిందని, 42 శాతం రిజర్వేషన్లకు చట్టం కాంగ్రెస్ పార్టీ చేసిందని, రిజర్వేషన్ల సాధన పోరాటంలో బీసీలంతా కాంగ్రెస్ కు అండగా ఉండాలని కోరారు.

# దశలవారీగా క్వార్టర్స్ మరమ్మతులు

**- మరమ్మత్తులు చేపట్టేటప్పుడు కాలనీ వాసులు సివిల్ డిపార్ట్మెంట్ కు సహకరించాలి**
**- ఆర్.జి-3 జియం.**




**అగ్నిధార న్యూస్ రామగిరి :** సెంటినరీ కాలనీ లోని సింగరేణి క్వార్టర్స్ లను దశలవారీగా మరమ్మతులు చేపడు తున్నామని రామగుండం-3 ఏరియా నరేంద్ర సుధాకరరావు పేర్కొన్నారు. సెంటినరీ కాలనీ నందు గల క్వార్టర్స్ పై కప్పులు, శానిటరీ, డ్రైనేజీలు, డోర్లు, ఇతర సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే మరమ్మతులు చేపడుతున్నామన్నారు. క్వార్టర్స్ వెనుక భాగంలో ఉన్న కాలువలు, నీటి సరఫరా, శానిటరీ లైన్ల పై అనుమతిలేని అక్రమ కట్టడాల వల్ల డ్రైనేజీ, శానిటరీ, త్రాగునీటి వ్యవస్థలు విచ్ఛిన్నమయ్యాయని, వాటిని శుభ్రం చేయుట, మరమ్మత్తులను చేయుటలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయన్నారు. అలాగే ఇంటి ముందు కాలువలు మూసివేసి, ఫ్లోరింగ్ చేయడం వల్ల కూడా కాలువలు శుభ్రం చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కార్మికులు, కార్మిక సంఘ నాయకులు అనుమతిలేని కట్టడాలను స్వచ్ఛందంగా తొలగిస్తే మరమ్మత్తులను త్వరితగతిన చేపడతామన్నారు. ఎస్ టీ 2 క్వార్టర్స్ ఇంటి పైకప్పుల డిజైన్, వాటర్ ట్యాంకుల భారాన్ని తీసుకోలేవు. పైకప్పు పై వాటర్ ట్యాంకులు పెట్టడం వల్ల,వాటి పొంగిపొర్లిన (ఓవర్ ఫ్లో) నీటి వల్ల ఇటీవల ఒక క్వార్టర్లో సన్ షేడ్ కూలిందని తెలిపారు. పరిస్థితి విషమించక ముందే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మరమ్మత్తులు చేపడతామన్నారు.

**శానిటరీ వ్యవస్థ లో ఆటంకాలు ఏర్పడకుండా చూడాలి :**

మరుగుదొడ్లలో డైపర్స్, శానిటరీ ప్యాడ్స్, పాలతీన్ కవర్లు వేయడం వల్ల శానిటరీ వ్యవస్థలో ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. ఇంటిలోని చెత్తను ఇంటి వెనుకభాగంలో పడవేయడం వల్ల పందుల బెడద ఉత్పన్నమవుతుందన్నారు. చెత్తను ఇంటి వెనుకభాగంలో పడవేయకుండా చెత్త డబ్బా లో సేకరించి, ఇంటి ముందుకు వచ్చే సివిక్ రిక్షా లో వేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరా విషయంలో చేపట్టిన చర్యల వల్ల గతంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి మెరుగ్గా ఉందని, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామన్నారు. నిర్మాణాత్మక సమావేశాలలో యూనియన్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు, కొన్ని క్వార్టర్లకు కలర్స్ వేసే పనులు చేపట్టామని, మరికొన్ని క్వార్టర్స్ కు టెండర్ ప్రక్రియ జరుగుతోందని, త్వరలోనే మిగతా వాటికి కూడా దశల వారీగా కలర్స్ వేయించడం జరుగుతుందని తెలిపారు. మరమ్మత్తులు చేపట్టేటప్పుడు కాలనీ వాసులు సివిల్ డిపార్ట్మెంట్ కు సహకరించగలరని కోరారు. మన పరిసరాలను, మన కాలనీ ను పరిశుభ్రంగా ఉంచడానికి, సెంటినరీ కాలనీను సింగరేణిలో ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడం కొరకు ప్రతిఒక్కరు తోడ్పాటునివ్వాలని ఆకాంక్షించారు.

## సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు

**19 నుంచి కేరళలో మూడు రోజుల పాటు.**

వెంకటయోగి రఘురామ్




**అగ్ని ధార హైదరాబాద్** సీనియర్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కేరళలోని త్రివేండ్రంలో సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు జరుగుతాయని ఈనెల 19న త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో ప్రారంభమయ్యే ఈ సమావేశాలు 21వ తేదీ సాయంత్రం ముగుస్తాయని, ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభిస్తారు. ఈ సమావేశాల్లో భాగంగా 19వ తేదీన త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల సంఘీభావ సమావేశం, అంతర్జాతీయ ఫోటో ప్రదర్శన, 20, 21 తేదీలలో ప్రతినిధుల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలకు చెందిన 250 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా సమావేశాలకు హాజరవుతారని, తెలంగాణ రాష్ట్రం నుంచి తమతో పాటు తెలంగాణ నుండి 20 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో పలు రాష్ట్ర ల సీనియర్ జర్నలిస్ట్ లు ప్రతినిధులుగా పాల్గొంటారని సీనియర్ జర్నలిస్ట్ అనందరఘురామ్ లు వివరించారు. ప్రత్యేక అతిథులుగా ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఆ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్, ఎంపీలు, ప్రతిపక్ష నేతలు హాజరవుతారని అన్నారు. రెండు రోజుల ప్రతినిధుల సమావేశాల్లో జర్నలిస్టుల జాతీయ పెన్షన్ పథకం, ఆరోగ్య సంరక్షణ, భీమా రక్షణ, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాలపై చర్చించి పలు తీర్మాణాలతో కూడిన జాతీయ కార్యాచరణను రూపొందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో సీనియర్ జర్నలిస్టుల సంఘాన్ని ఏర్పాటు చేసి, అన్ని రాష్ట్రాల భాగస్వామ్యంతో జాతీయ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రావిచెడ్ గ్రామంలో ఘనంగా పోషమ్మ బోనాలు

**బోనాల వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండలంలోని రావిచెడు గ్రామంలో పోచమ్మ బోనాలు గ్రామ ప్రజలు డప్పుల మోతలు డీజే సౌండ్ ఆటల పాటలతో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ పోషమ్మ తల్లి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని వారు అన్నారు. ఈ మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్చ నాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమాన్ నాయక్, నాయకులు బాలరాజ్, లక్ష్మయ్య, తదితరులు.

## ప్రీ ప్రైమరీ అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** ఐసిడిఎస్ బలోపేతం చేయాలి ప్రీ ప్రైమరీ ,పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో నే నిర్వహించాలని విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కి ఇవ్వాలని కోరుతూ కల్వకుర్తి ఆర్డిఓ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కల్వకుర్తి కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తో పాటు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధాన చట్టాన్ని తెచ్చిందని ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన కూడా ఉందని అన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాలలోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయమని నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రీప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోని నిర్వహించాలని విద్యాబోధన బాధ్యతను కూడా అంగన్వాడి టీచర్స్ కు ఇవ్వాలని అన్నారు. పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు అందించే ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదని చెప్పారు. ప్రీ ప్రైమరీ పిఎం శ్రీ విద్య పైన రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైందిగాలేదని అన్నారు. ఈ ప్రభుత్వం విద్యను బలోపేతం చేయకపోగా ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదని ఐసిడిఎస్ కు సంబంధం లేని బిఎల్ఓ తదితర పనులను రద్దు చేయాలని అదే విధంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కాలిపోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాకు ఉమ్మడి జిల్లా బ్యూటీ పుమాజీ జిల్లా అధ్యక్షులు ఏపీ మల్లయ్య పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి జయమ్మ ఉపాధ్యక్షురాలు శోభావతి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పి.నరసింహ అలివేల ,స్వప్న శివలీల, మల్లమ్మ లక్ష్మీదేవి, సాహిదతదితరులు పాల్గొన్నారు.



# వేరే ఏదైనా పని చూసుకోండిరా బాబు

సోషల్ మీడియా వల్ల ఎంత ఉపయోగం ఉందో అంతే అనర్థాలు కూడా ఉన్నాయి. చాలామంది అదేపనిగా నెగిటివ్ కామెంట్స్ పెడుతుంటారు. విపరీతంగా ట్రోల్స్ చేస్తుంటారు. సెలబ్రిటీలు వీటి బారిన ఎక్కువగా పడుతుంటారు. కొందరు వీటిని లైట్ తీసుకుంటే మరికొందరు మాత్రం ఘాటుగా స్పందిస్తుంటారు. ఇప్పుడు అలానే 'మన్మథుడు' హీరోయిన్ కూడా బ్యాడ్ కామెంట్స్ పెట్టేవాళ్లకు అదిరిపోయే రిప్లై ఇచ్చింది. 'ఇద్దరు పిల్లల తల్లివి, కాస్త పద్ధతిగా ప్రవర్తించు.. 20 ఏళ్ల పిల్లవేం కాదు నువ్వు.. సర్జరీ చేసుకోకముందే బాగుండేదానివి, ఇప్పుడు బక్కపలుచగా ఉన్నావ్. ఇలాంటి కామెంట్స్ పెట్టే బదులు వేరే ఏదైనా పని చూసుకోండి. ఎందుకంటే వీటి వల్ల మీరు ఎలాంటి వాళ్లో అర్థమవుతోంది. అవును నాకు ముడతలు ఉన్నాయి. ఇప్పటివరకు సర్జరీలు చేసుకోలేదు. ఫిల్లర్స్ కూడా పెట్టించుకోలేదు. బొద్దుగా ఉన్నప్పుడు నాకే ఇబ్బందిగా అనిపించేది. ఇప్పుడు ఓకే కదా? జీవితంలో ఏం చేయడానికైనా టైమ్ అంటూ లేదు. కలలు కనండి. మీకు సంతోషాన్ని కలిగించే పని మాత్రమే చేయండి' అని అన్షు తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. యూకేలో పుట్టి పెరిగిన అన్షు.. 15 ఏళ్లకే ఇండస్ట్రీకి వచ్చింది. నాగార్జున 'మన్మథుడు' సినిమాతో పరిచయమైంది. తొలి మూవీతో హిట్ కొట్టింది. కానీ తర్వాత చేసిన రాఘవేంద్ర, మిస్సమ్మ చిత్రాలు ఫెయిలవడంతో తిరిగి యూకే వెళ్లిపోయింది. సైకాలజీలో మాస్టర్స్ చేసి సొంతంగా క్లినిక్ పెట్టుకుంది. 2011లో 24 ఏళ్ల వయసులోనే సచిన్ సాగర్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. వీళ్లకు ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. అయితే చాన్నాళ్ల తర్వాత తెలుగులో 'మజాకా' మూవీతో అన్షు రీఎంట్రీ ఇచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అన్షు రీఎంట్రీ సినిమా రిలీజ్ కాగా హిట్ కాలేదు. దీంతో ఈమె తిరిగి యూకే వెళ్లిపోయింది. అయితే గత కొన్నిరోజులుగా తన ఇన్ స్టా పోస్టుల్లో వస్తున్న నెగిటివ్ కామెంట్స్‌పై ఇప్పుడు సెటైరికల్‌గా స్పందిస్తూ పోస్ట్ పెట్టింది.

## గ్లామరస్ లుక్‌లో అదరగొడుతున్న శ్రేయా చౌదరి





# థియేటర్స్‌లో ఉండగానే ఓటీటీలోకి..!

సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన లేటెస్ట్ మూవీ కూలీ. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా అభిమానుల అంచనాలను అందుకోలేకపోయింది. కూలీ సినిమాలో సూపర్ స్టార్ తో పాటు అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, సత్య రాజ్, అమీర్ ఖాన్, సౌబిన్ ఇలా చాలా మంది నటించారు. ఆగస్టు 14న కూలీ సినిమా విడుదలైంది. విడుదలకు ముందు ఈ సినిమా భారీ అంచనాలను క్రియేట్ చేసింది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ దగ్గర నుంచి టీజర్, ట్రైలర్ సినిమా పై అంచనాలు భారీగా పెంచేసింది. కానీ సినిమా విడుదలైన తర్వాత మాత్రం కూలీ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. సినిమాలో సూపర్ స్టార్ అదరగొట్టినా కూడా కూలీ సినిమా ప్రేక్షకులను అంతగా మెప్పించలేకపోయింది. ఇక కూలీ సినిమా ఇప్పటికే భారీగా వసూళ్లు రాబట్టింది. ఇప్పటికే ఈ సినిమా రూ. 200కోట్లవరకు వసూళ్లు రాబట్టింది. ఇక కూలీ సినిమా రిలీజ్ రోజే ఎన్టీఆర్, హృతిక్ రోషన్ నటించిన వార్ 2 సినిమా విడుదలైంది. దాంతో రెండు సినిమాల మధ్య క్లాష్ వచ్చింది కానీ ఆ సినిమా కూడా మిక్స్డ్ టాక్ సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే కూలీ సినిమా ఓటీటీ డీల్ ఫిక్స్ అయ్యిందని తెలుస్తుంది. త్వరలోనే కూలీ సినిమాను ఓటీటీలో రిలీజ్ చేయనున్నారని తెలుస్తుంది. ఇక కూలీ సినిమా ఓటీటీ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుందని తెలుస్తుంది. అలాగే కూలీ సినిమాను సెప్టెంబర్ 27న నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ చేయనున్నారని అంటున్నారు. అయితే హిందీ వర్షన్ మాత్రం రిలీజ్ కు లేట్ అవుతుందని తెలుస్తుంది.సినిమా ఓటీటీలో విడుదలైన వారం రోజుల తర్వాత కూలీ హిందీ వర్షన్ ను విడుదల చేయనున్నారట. త్వరలోనే దీని పై క్లారిటీ రానుందని తెలుస్తుంది. ఓటీటీ రిలీజ్ కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇక కూలీ సినిమా కలెక్షన్స్ పరంగా కుమ్మేస్తుంది. తొలి రోజే దాదాపు రూ. 151 కోట్ల గ్రాస్ రాబట్టి కోలీవుడ్ ఇండస్ట్రీ రికార్డుగా నిలిచింది.



# థియేటర్స్ షేక్ అవ్వాల్సిందే..!

## అల్లు అర్జున్ సినిమాలో స్టార్ హీరోయిన్ పవర్ ఫుల్ పాత్ర

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలతో దూసుకుపోతూన్నాడు. మొన్నటివరకు టాలీవుడ్ టాప్ హీరోల్లో ఒకడైన అల్లు అర్జున్ పుష్ప సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. సుకుమార్ డైరెక్షన్ లో అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా అంచనాలను మించి సంచలన విజయం సాధించింది. పాన్ ఇండియా రేంజ్ లో విడుదలైన అన్ని భాషల్లో మంచి విజయాన్ని అందుకుంది. బన్నీ ఊర మాస్ అవతార్ లో అదరగొట్టారు. అల్లు అర్జున్ నటనకు ఏకంగా నేషనల్ అవార్డు కూడా వచ్చింది. ఇక ఆతర్వాత విడుదలైన పుష్ప 2 సినిమా కూడా భారీ విజయాన్ని అందుకుంది. పుష్ప 2 సినిమా ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియాట్ చేసింది. ఇక ఇప్పుడు అట్లీ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు అల్లు అర్జున్. మొన్నామధ్య అట్లీ సినిమా కు సంబందించిన ఓ వీడియో వదిలారు. ఆ వీడియోలో అల్లు అర్జున్ అట్లీ కలిసి హాలీవుడ్ మేకర్స్ ను కలవడం.. వీఎఫ్ఎక్స్ టీమ్ తో మాట్లాడటం చూపించారు. సినిమా హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని ముఖ్యంగా సూపర్ హీరోల కాన్సెప్ట్ తో మూవీ ఉంటుందని ఓ వీడియో ద్వారా చెప్పకనే చెప్పారు మేకర్స్. దాంతో ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే ఈ సినిమా పై ఇప్పటికే చాలా రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నారని అంటున్నారు. అంతే కాదు అల్లు అర్జున్ కు జోడిగా దీపికా పదుకొనె హీరోయిన్ గా నటిస్తుంది.ఈ అమ్మడితో పాటు మరో ముగ్గురు హీరోయిన్స్ కూడా ఉంటారని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ సినిమాలో రమ్యకృష్ణ కూడా నటిస్తున్నారని ఇప్పుడు ఫిలిమ్ సర్కిల్స్ లో వార్త చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే రమ్యకృష్ణ చాలా మంది హీరోల సినిమాల్లో సహాయక పాత్రల్లో నటించి మెప్పించారు. అలాగే బాహుబలి సినిమాతో పాన్ ఇండియా క్రేజ్ సొంతం చేసుకున్నారు. ఇప్పుడు అట్లీ, అల్లు అర్జున్ సినిమాలో ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తారని ఇన్ సైడ్ టాక్. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com